నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
గురువారం 7 నవంబర్ 2024 5 పేజీలు





# దక్షిణ బద్రీనాథ్ లింబాద్రిగుట్ట





- నేడు కొండకేగనున్న లక్ష్మీ నరసింహుడు
- పది రోజుల పాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు పూర్తి, వేలదిగా తరలిరానున్న భక్తజనం

సూర్య,భీమ్‌గల్

జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రామైన శ్రీలక్ష్మీ నరసింహుని క్షేత్రం నింబాచలంగా, లింబాద్రిగుట్టగా ప్రఖ్యాతి గాంచింది. సంస్కృత పదాలైన నీమ్ ఆచలం అను రెండు పదాల కలయికనే నింబాచలం. ఈ పేరు మీదుగానే ఉద్భవించింది ఈ క్షేత్రం. నీమ్ అంటే వేప చెట్టు, ఆచలం అంటే ఉద్యమం జీవితం, కొండ అనే అర్ధాలు ఉన్నాయి. స్థలమహిమ కారణంగా దేవతలే కొండపై వేపచెట్లు, పవిత్రశిలలుగా ఉద్భవించడంతో కొండకు ఇంతటి ప్రాచుర్యం వచ్చింది. నింబాచల క్షేత్రంలో సృష్టికర్త బ్రహ్మదేవుడు, ప్రహ్లాదుడు వాయుదేవుడు, ఇంద్రుడు తపస్సు చేశారని స్థల పురాణంలో చెబుతారు. యమధర్మరాజు తపస్సు చేసి శ్రీహరి ఆజ్ఞతో కొండపై బిల్వవృక్షంగా వెలిసాడని అందువల్లనే ఈ క్షేత్రంలో నారాయణ స్వామికి పత్రి సమర్పణ చేయడం జరుగుతుంది. 2లో

## ఇంటింటి సర్వేకు

# అందరూ సహకరించాలి

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



సూర్య, నిజామాబాద్

ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న కుటుంబ సర్వేకు ప్రజలు తమవంతు సహకారం అందించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. సర్వే కోసం ఇళ్లకు వచ్చే ఎన్యూమరేటర్లకు వాస్తవ వివరాలతో కూడిన సమాచారాన్ని అందించాలని సూచించారు. దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ఇళ్లను సందర్శించి కుటుంబ సర్వే నిర్వహణ కోసం అతికించిన స్టిక్కర్లను వాటిపై నమోదు చేసిన ఇంటి నెంబరు, ఎన్యూమరేషన్ బ్లాక్, క్రమ సంఖ్య తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పకడ్బందీగా సర్వే జరపాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇంటింటి సర్వే కోసం ఏఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా మొత్తం 3245 ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలోని రికార్డుల ఆధారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను గుర్తించామన్నారు. ఒక్కో బ్లాక్ కు ఒకరు చొప్పున ఎన్యూమరేటర్లను నియమించామని, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా సర్వే నిర్వహించాల్సిన తీరుపై వారికి శిక్షణ తరగతుల ద్వారా స్పష్టమైన అవగాహన కల్పించామని కలెక్టర్ తెలిపారు. ఇంటింటి సర్వేలో భాగంగా ఈ నెల 6, 7, 8, తేదీలలో మూడు రోజుల పాటు హౌజ్ లిస్టింగ్ (మిగతా 2లో)

## కుల సర్వే నిర్వహించేందుకు

# ప్రతి ఒక్కరు సహకరించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



సూర్య, కామారెడ్డి బ్యూరో

సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., నేటి నుండి 8 వ తేది వరకు మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేయడం జరుగుతున్నదని, ఎన్యూమరెటర్స్ తమకు కేటాయించిన ఎన్యూమరేషన్ బ్లాక్ లో పర్యటించి గృహాలను సందర్శించి కుటుంబాల జాబితా రాసి ప్రతీ గృహంపై (మిగతా 2లో)



# దక్షిణ బద్రీనాథ్ లింబాద్రిగుట్ట

**(మొదటి పేజీ తరువాయి)**

అష్టదశ పురాణాల్లో ఒక్కటైన వైవర్ణపురాణాల్లో నింబాచల క్షేత్ర వివరాలు పొందుపరచబడినవి. బ్రహ్మదేవుడు, ప్రహ్లాదుడు చేసిన తపస్సుకు ప్రసన్నుడైన శ్రీ లక్ష్మీ నరసింహుడు క్షేత్రంలో వెలిసారు. స్వామివారికి ఎడమవైపున సతీమణి శ్రీ మహాలక్ష్మీ, ప్రక్కనే నరనారాయణులైన కృష్ణార్జునులు పరమవైష్ణవ హనుమంతుడు స్వయంభువులుగా వెలిసారు. యావత్ భారతావనిలో భద్రినాథ్ తరువాత క్షేత్రంలోనే నరనారాయణులు స్వయంభువులుగా వెలిశారని అర్చకులు వివరించారు. స్వామివారి గర్భాలయంలోని పశ్చిమ భాగంలో ఉన్న జోడులింగాలను దర్శించుకోవడం ద్వారా కోరిన కోరికలు నెరవేరడంతో పాటు పాపవినాశనం అవుతుందంటారు. శ్రీవశిష్ట మహాముని ద్వారా మందాత మహారాజుకు శ్రీ వేదవ్యాసుని ద్వారా జనమేయరాజుకు మార్కండేయునికి, చంద్రగుప్త మహారాజులకు కథలుగా బోదించినట్లు ప్రసిద్ధి ఉంది. ఇంతటి ప్రాశస్త్యం ఉన్న కొండపై కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహులను దర్శించుకునేందుకు ఏటా లక్షలాది భక్తులు తరలివస్తారు.

### నేటి నుంచి శ్రీవారి ఉత్సవాలు



శ్రీవారి బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈరోజుమధ్యాహ్నం1:30 గంటలకు గ్రామాలయం నుండి స్వామివారి ఉత్సవ విగ్రహాలు కొండకు బయలుదేరుతాయి. రేపు దీపారాధన,రక్షబంధనము,అంకుర్పన,9న నృసింహఏకాక్షరిహవనము,10న శ్రీవారి ఎదురుకోలు,11న శ్రీవారి కళ్యాణము,12న గరుడసేవ,13 కొండ ప్రదిక్షణము,14న డోలారోహణము,15 కార్తీక పౌర్ణమి రోజున రథోత్సవం జాతర,16 న చక్రతీర్తము,17న దేవతోద్వాసనము, ధ్వజావరోహణము, ఉద్వాసన, పుష్కరిణిపై డోలోత్సవం, సాయంత్రం శ్రీవారు గ్రామాలయానికి వేంచేయుట, అశ్వవాహనముపై గ్రామాలయమునకు ఊరేగింపు, సప్తావరుణపూజతో శ్రీవారి బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

# ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ప్రక్రియ కొనసాగుతుందని, ఈ నెల 9వ తేదీ నుండి సమగ్ర కుటుంబ వివరాల సేకరణ ప్రారంభమవుతుందని వివరించారు. సర్వే బృందానికి నిర్ణీత సమాచారాన్ని అందజేస్తూ జిల్లాలో ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతానికి అన్ని వర్గాల వారు సహకరించాలని కలెక్టర్ కోరారు. కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ : దర్పల్లి మండలం సీతాయిపేట్ లో ఐకేపీ మహిళా సంఘాల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం పరిశీలించారు. రైతుల నుండి ధాన్యం సేకరిస్తున్న ప్రక్రియను పరిశీలించి, కేంద్రం నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇప్పటివరకు సన్నరకం, దొడ్డురకం ధాన్యాన్ని సేకరించారు, ట్రక్ షీట్స్ వచ్చాయా, బిల్ టాగ్ అయ్యిందా, కొత్త గన్నీ బ్యాగులు అందాయా అని ఆరా తీశారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలను ఓపీఎంఎస్ తో పాటు లోకల్ యాప్ లోనూ నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా 629 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం సేకరణకై వేర్వేరుగా కేంద్రాలను అందుబాటులో ఉంచామని వివరించారు. కనీస మద్దతు ధరతో పాటు సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.500 బోనస్ అందజేయనున్నదని, ఓపీఎంఎస్ తో పాటు ఆన్లైన్ లో లోకల్ యాప్ లో వివరాలు నమోదు చేయిస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట నిర్దేశిత రైస్ మిల్లులకు తరలించే ప్రక్రియను వేగవంతం చేశామని అన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిత తనిఖీ చేసిన కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే

**సూర్య, మాచారెడ్డి**

మండలంలోని మండల పరిషత్ పాఠశాలను కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్య బోధన అర్థమయ్యే విధంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల హాజరు ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు .పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండలానికి చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు

**సూర్య మోర్తాడ్**

కొంతకాలంగా మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ పనులు అసంతృప్తిగా నిలిచిపోయాయి. నిలిచి పోయిన పనుల వల్ల పోలీస్ స్టేషన్ ముందర నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు అంధకారం రాజ్యమేలుతుంది. మొదట ఆగమేఘాల మీద మోర్తాడ్ లో రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు చేపట్టారు. కొంతమేర పనులను వదలివెయడంతో ఈ ప్రాంతం చీకటి మయామయ్యింది. అధికారులు సైతం పట్టించుకోక పోవడంతో నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులు ముందుకు సాగడం లేదు. జాతీయ రహదారి నుండి మధ్యలో కొంత భాగం వదిలిపెట్టి గ్రామం వరకు సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి అయిన విషయం తెలిసిందే. సెంట్రల్ లైటింగ్ పనులు జరుగుతున్న సమయంలో మొండివాగు పై



అదనపు బ్రిడ్జి పనులు చేపట్టారు. లైటింగ్ పనులు పూర్తి అయ్యేసరికి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దింతో పనులు చేపట్టలేక మధ్యంతరంగా నిలిపివేశారు. ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవడం తో రాకపోకలు ఒకే వైపు నుండి సాగించారు. ప్రమాదాలు కూడా ఆ సందర్భంలో జరిగాయి. ఇలాంటి పరిస్థితి లో అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టి పోలీస్ స్టేషన్ ముందు నుండి విద్యుత్ సబ్ స్టేషన్ వరకు రోడ్ డివైడర్ల నిర్మాణం చేపట్టారు. డివైడర్లు నిర్మించి డివైడర్ల మధ్య మట్టి పోయడం మరిచిపోయారు. సెంట్రల్ లైటింగ్ పనులు ముందుకు వెళ్లలేక పోయేసరికి ఈ ప్రాంతం లో అంధకారం అలుముకుంది. బ్రిడ్జి పైన విద్యుత్ సరఫరా లేక పోయేసరికి కాలినడకన వెళ్లే వారు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. దీనికి తోడు ఈ ప్రాంతంలో కుక్కల బెడదా అధికంగా ఉంది. బ్రిడ్జి పై నుండి రాత్రి వేళలో వెళ్లాలంటే బిక్కు బిక్కు మంటు వెళ్లాల్సిందే. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి నిలిచిపోయిన సెంట్రల్ లైటింగ్ పనులను తొందరగా చేపట్టి పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కుల సర్వే నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

స్టిక్కర్స్ అంటించడం జరుగుతున్నదని తెలిపారు. జిల్లాలో ఎన్యుమారేషన్ కోసం 2366 మందిని ఇన్యుమ రేటర్ గా నియమించామని, 237 మందిని సూపర్వైజర్ లుగా నియమించామని తెలిపారు. జిల్లా మొత్తంలో 2,90,462 కుటుంబాలు ఉన్నట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. ప్రతీ ఎన్యుమరేటర్ గ్రామీణ ప్రాంతంలో 150, పట్టణ ప్రాంతంలో 125 కుటుంబాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో 2023, పట్టణంలో 350 ఎన్యూమరేషన్ బ్లాకులుగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్యుమా రెటర్లకు, సూపర్వైజర్లకు పూర్తిస్థాయి శిక్షణ ఈ నెల 5 న ఇవ్వడం జరిగిందని తెలిపారు. మండల స్థాయిలో సర్వే మానిటరింగ్ కోసం మండల ప్రత్యేక అధికారులను నోడల్ అధికారులుగా, జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించామని తెలిపారు. సర్వే లో భాగంగా రెండవ దశలో ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని, ఎన్యూమరెటర్లు 8 పేజీలు కలిగిన 56 ప్రధాన ప్రశ్నలు, 19 ఉప ప్రశ్నలు కలిగిన మొత్తం 75 ప్రశ్నలు కలిగిన వివరాలు ఆయా కుటుంబాల నుండి వివరాలు సేకరిస్తారని తెలిపారు. కుటుంబ యజమాని వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన వారి వివరాలు కూడా సెకరిస్తారని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానంగా వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సీపీఓ రాజారాం, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. భీమ్ కుమార్ పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి చెరువులో పడి వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని పెద్ద మల్లారెడ్డి కి చెందిన కొట్టాల సిద్ధరాములు (66) అనే వ్యక్తి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందినట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. మృతుడి భార్య బాలమణి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల నాలుగో తేదీ సోమవారం చేపల వేటకు వెళ్లిన సిద్ధరాములు తిరిగి రాకపోవడంతో జాలరులతో కలిసి గాలించిన ప్రయోజనం కలుగలేదు. బుధవారం ఉదయం చెరువులో శవం లభించడంతో పంచనామా నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని అంతంపల్లి గ్రామ శివారులో బుధవారం రాత్రి 44వ జాతీయ రహదారి పక్కన రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన పుల్లూరి మల్లయ్య(60) అక్కడికక్కడే మృతి చెందాడు. మల్లయ్య సైకిల్ పై గ్రామానికి వెళు తుండగా ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి సైకిల్ ను ఢీకొనడంతో మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు

## ఇంటింటికి సమగ్ర సర్వే స్టిక్కర్ల అందజేత

**సూర్య రెంజల్ :**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సమగ్ర సర్వే స్టిక్కర్లను గ్రామాలలోని ప్రతి ఇంటికి అందజేసినట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్ అందజేశారు. రెంజల్ మండలంలోని ఆయా గ్రామాలలో బుధవారం ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నటువంటి సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్ల నమూనా పత్రాలను ప్రతి ఇంటికి అందజేశారు. ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు ప్రతి ఇంటికి సర్వే చేసేందుకై ముందస్తుగా స్టిక్కర్లను ఇంటికి అతికించడం జరుగుతుందన్నారు. ఇంటికి స్టిక్కర్లను అతికించిన వారికి వారి యొక్క సంబంధించిన పత్రాలు అన్నిటిని సిద్ధంగా ఉంచుకొని, సర్వేకు వచ్చే అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ ముని నాయక్,ఆర్ ఐ రవికుమార్, ఎంపీఓ రఫీ హైమద్, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ ఆలీ, సర్వే అధికారులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పినందుకే పోరాటం

## - సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

**సూర్య, నిజామాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన మాట తప్పినందుకే పోరాటం చేయడం జరుగుతుందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ స్పష్టం చేశారు. బుధవారం నిజామాబాద్ ధర్నా చౌక్ లో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఒకరోజు దీక్ష కార్యక్రమం నిర్వహించారు. దీక్షను సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్ కు పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏఒక్క హామి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం రూ. 26వేలు ఇస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని అనేక హామీలు ఇవ్వడమే గాక కాంగ్రెస్



మ్యానిఫెస్టోలో కూడా పెట్టారని గుర్తు చేశారు. ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం కావస్తున్నప్పటికి నేటి వరకు ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు. హామీల అమలుకోసం మంత్రి సీతక్క, కమీషనర్ అనితా రామచంద్రన్ లను అనేక సార్లు కలిసి విన్నవించినా ఏదో ఒక సమాధానం చెప్పి దాటవేస్తున్నారని అన్నారు. సమస్యలను పరిష్కారం చేయకపోగా పని భారాన్ని మరింతగా పెంచుతున్నారని అన్నారు. ఆదివారాలు, పండుగ సెలవులు కూడా లేకుండా చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. ఇటీవల ప్రమాదాలు జరిగి కార్మికులు ప్రాణాలు కోల్పోయారని, ఒక్కరికీ కూడా నష్ట పరిహారం ఇవ్వలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నెలల తరబడి వేతనాలను పెండింగ్ లో పెట్టారని అన్నారు. గ్రామ పంచాయతీలలో పంప్ మెకానిక్ లుగా పని చేస్తున్న వారిని మిషన్ భగీరథ కి మార్పు చేసి ట్రైనింగ్ లు ఇచ్చి విలేజ్ వాటర్ అసిస్టెంట్లుగా పేరు పెట్టి వారితో పని చేయిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు పని చేసిన సీనియారిటీ మొత్తం కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్మికులు ఆందోళన చేసినా ప్రభుత్వం నుండి ఏమాత్రం స్పందన లేదన్నారు. ఇప్పటికైనా కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేని యెడల నిరవధిక సమ్మెకి సిద్ధమవుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి నన్నే సాబ్, యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు సాగర్ జిల్లా నాయకులు పద్మ రేఖ, పోశెట్టి, పసియోదిన్ లాలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ సమస్యల ఉంటే సమాచారం ఇవ్వాలి

### - ఎస్ఈ రమేష్ బాబు

**సూర్య కామారెడ్డి**



రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ సిబ్బంది సూచనలతో పాటుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో ఎస్ఈ రమేష్ బాబు అన్నారు. సోమవారం కామారెడ్డి రూరల్ సెక్షన్ లోని టెక్రియల్ గ్రామంలో అధికారులు రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రమేష్ బాబు మాట్లాడుతూ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని, ఇనుప స్టార్టర్ డబ్బాలకు బదులు ప్లాస్టిక్ డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద, వ్యవసాయ బావుల వద్ద ఏమైనా విద్యుత్ సమస్యలుంటే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారు అక్కడికి చేరుకుని రైతుల సమస్యలను పరిష్కరిస్తారని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్. 38. 100కెవీఏ పైన గల రైతులు వారి ట్రాన్ ఫార్మర్ లో వోల్టేజ్ సమస్యను సకాలంలో స్పందించి తీర్చిన సందర్భంగా ఎస్ఈ రమేష్ బాబు, డిఈ కళ్యాణ్ చక్రవర్తి మరియు ఏఈ లకు సన్మాన కార్యక్రమం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈ కళ్యాణ్ చక్రవర్తి , ఏఈ శ్రీనివాస్ , సబ్ ఇంజనీర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ , లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్ లు మరియు అసిస్టెంట్ లైన్ మెన్స్ పాల్గొన్నారు.

## డాటా ఎంట్రీ నమోదు కొరకు గదుల పరిశీలన

**సూర్య రెంజిల్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కుటుంబ సమగ్ర సర్వే నమోదు ప్రక్రియను చేపట్టేందుకై పాఠశాలలోని గదులను పరిశీలించినట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. బుధవారం మండలంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలోని గదులను ఎంపీడీవో శ్రీనివాస్ తో కలిసి పరిశీలించినట్లు ఆయన తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వేను పూర్తి చేసిన తర్వాత ప్రతిరోజు డాటా ఎంట్రీ చేపట్టేందుకై కంప్యూటర్లను ఏర్పాటు చేసేందుకు గదులను పరిశీలించినట్లు వారు తెలిపారు. 9వ తేదీ నుండి ప్రతిరోజు చేపట్టిన సర్వే యొక్క వివరాలను డాటా ఎంట్రీ చేయడం జరుగుతుందని కావలసిన సౌకర్యాలను పరిశీలించినట్లు తెలిపారు. వీరి వెంట ఆర్ఐ రవికుమార్, ఎంపీఓ రఫీ అహ్మద్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఫిరోజ్ హైదర్, మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల అర్షియా నజ్మ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## బస్సులు ఆపడం లేదని రోడ్డెక్కిన విద్యార్థులు

### కేకే వై రోడ్డుపై అర్ధగంటకు పైగా నిలిచిన రాకపోకలు

**సూర్య ,లింగంపేట్**



ఆర్టీసీ బస్సులు ఆపాలని కోరుతూ విద్యార్థులు బుధవారం మండలంలోని గాంధీనగర్ లో కామారెడ్డి,ఎల్లారెడ్డి ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులు, ఉన్న స్టేజీల వద్ద ఆర్టీసీ డ్రైవర్లు బస్సులు ఆపకుండా వేగంగా వెళ్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థులు పాఠశాల, కళాశాలలకు ఆలస్యంగా వెళ్తున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెబుతున్న పాఠాలు కోల్పోతు,చదువుపై శ్రద్ధ పెట్టలేక పోతున్నామని పేర్కొన్నారు. లింగంపేట్ నుండి విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలని గ్రామ మాజీ సర్పంచ్ భీమ్రావ్ ఆర్టీసీ అధికారులను కోరారు. విషయం తెలుసుకున్న లింగంపేట్ ఎస్సై అరుణ్ విద్యార్థులు చేస్తున్న ధర్నాను విరమింప చేసేందుకు ఏఎస్సై ప్రకాష్,పోలీసులను గాంధీనగర్ పంపారు. పోలీసులు వెళ్లేసరికి విద్యార్థులు చేస్తున్న ధర్నా విరింపజేసారు. పోలీసులు విద్యార్థులను దగ్గరుండి బస్సులో ఎక్కించారు.

## యూనివర్సిటీ లెవల్ క్విజ్ పోటిల్లో పాల్గొన్న సాంధిపని డిగ్రీ కాళాశాల విద్యార్థులు,ప్రిన్సిపాల్

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ యూనివర్సిటీ ,డిచ్ పల్లి వన్ డే మాథ్స్ ,స్టాటిస్టిక్స్ అవార్నెస్ ప్రోగ్రాం లో భాగంగా నిర్వహించిన క్విజ్వ(మాథ్స్ , స్టాటిస్టిక్స్) పోటిల్లో భాగంగా సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులు భానురేఖ ,ఉరే రమ్య,కీర్తన ,రచన, సరోజా పాల్గొన్నారు. వీరికి తెలంగాణా యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ prof. Tయాదగిరి రావు సార్ గారు, రిజిస్టర్ Prof.M యాదగిరి సార్ గారి చేతుల మీదుగా మెమోంటోలు (Consolation విన్నర్) తీసుకోవడం జరిగింది .ఈ కార్యక్రమం లో తెలంగాణ యూనివర్సిటీ అఫ్ స్టాటిస్టిక్స్ Dr.K. సంపత్ కుమార్ సార్, అకాడమిక్ కన్సల్టెంట్ (అధ్యాపకులు) పురుషోత్తం సార్ రాజేశ్వర్ , నర్సింలు , సందీప్ సాందీపని డిగ్రీ కళాశాల అధ్యాపకులు రాజు ,వివిధ కళాశాలలా అధ్యపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపీసీసీ అధ్యక్షుడిని కలిసిన ప్రసన్న హరికృష్ణ

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**



టిపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ని వారి నివాసంలో ఏఐసీసీ తెలంగాణ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్ తో కలిసి మెదక్ -ఆదిలాబాద్ -నిజామాబాద్ -కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ మర్యాదపూర్వకంగా కలసి ...సన్మానించారు.

## పోగొట్టుకున్న చరవాణిని సీఈఐఆర్ ద్వారా బాధితుడికి అందజేసిన ఎస్సై

**సూర్య మాచారెడ్డి**

పాల్వంచ మండలంలోని మంథని దేవునిపల్లి గ్రామానికి చెందిన పల్లపు భూపాల్ తండ్రి మల్లయ్య అనే వ్యక్తి తన చరవాణిని పోగొట్టుకున్నట్లు మాచారెడ్డి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై అనిల్ పోలీస్ స్టేషన్లో సిఈఐఆర్ ద్వారా చరవాణి చరవాణిని ట్రస్ చేసి ఫిర్యాదుదారుడికి బుధవారం అప్పగించడం జరిగింది.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

**సూర్య రెంజిల్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థినిలు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. బుధవారం రెంజల్ మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలోని విద్యార్థులకు 13 సంవత్సరాల తర్వాత మెనూలో మార్పులు చేపట్టి, మంచి భోజనాన్ని అందించడానికి 40% పెంచడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కి మన స్ఫూర్తిగా అభినందనలను తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్నటువంటి నాన్ వెజ్ ను వారానికి రెండుసార్లు అందించేందుకై ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని దాని స్వాగతిస్తూ విద్యార్థులకు మంచి న్యూట్రిషన్ ఫుడ్ ను అందించేందుకు కృషిచేయడం హర్షనీయమని ప్రిన్సిపాల్ అర్షియా నజ్మా అన్నారు. అనంతరం పాఠశాలలో విద్యార్థినుల తల్లిదండ్రులతో మరియు ఉపాధ్యాయులతో కలిసి సమావేశాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థినిలు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య ,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం ఎంపీడీవో నరేష్ సందర్శించి పరిశీలించారు. ఎన్యుమరేటర్స్ కు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండా,ఎల్లారం, ముస్తాపూర్, లింగంపల్లి కుర్దు,గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి సర్వే చేస్తున్న అధికారులకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎన్యుమరేటర్స్ కు తెలిపారు. వీరితోపాటు ఎంపీఓ మలహరి ముస్తాపూర్,గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎన్డిసిసిబి డైరెక్టర్

**సూర్య మోర్తాడ్**



మండలం పరిధి గ్రామాలైన వడ్యాట్ , దొన్ పాల్ గ్రామాల్లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎన్డిసిసిబి డైరెక్టర్ మోత్కూ భూమన్న ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల రైతులనుద్దేశించి మాట్లాడారు. రైతులు దళారులకు వరి దాన్యాన్ని అమ్ముకోవడం వల్ల నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వ నిబంధ నాలకు లోబడి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని భూమన్న తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముమ్మరంగా సాగుతోందన్నారు. ఈ కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ అశోక్ రెడ్డి, ముత్యాల లక్ష్మణ్, దేవన్న, మాజీ సర్పంచ్ పర్స దేవన్న, గడ్డం రవి, రమేష్, ముత్యం, పర్స గంగాధర్, గంగుల నవీన్, నందం గౌడ్, ఎర్రం శ్రీనివాస్, బి జి గంగాధర్, దాప రవి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఎంఎల్ఎస్ పాయింట్ నిర్వహణపై డీలర్ల ఆగ్రహం

## - సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన డీలర్లు

**సూర్య, బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పౌర సరఫరాల శాఖ ఎం ఎల్ ఎస్ పాయింట్ సిబ్బంది వ్యవహార శైలి తమను నష్టాలకు గురి చేస్తుందని రేషన్ డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిబ్బంది తీరును నిరసిస్తూ బుధవారం బోధన్ ఎంఎల్ ఎస్ పాయింట్ వద్ద డీలర్లు ఆందోళన వ్యక్తం చేశారు. రేషన్ షాపులకు సరఫరా చేసే బియ్యం తక్కువగా సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫలితంగా వినియోగదారులకు తాము సమాధానం చెప్పుకోలేక పోతున్నామని వాపోతున్నారు. ప్రధాన గోదాముల నుంచి వచ్చిన బియ్యం తూకం వెయ్యకుండా నేరుగా రేషన్ దుకాణాలకు పంపించడం ద్వారా ఎం ఎల్ ఎస్ పాయింట్ సిబ్బంది స్టేజ్ వన్ లారీ కాంట్రాక్టర్లు అవక తవకలకు పాల్పడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేజ్ 2 కు సరఫరా చేసే లారీల కు సంబంధించిన సొమ్ము, హమాలీ కూలీలను సైతం సిబ్బంది మిగుల్చుకుంటున్నారని అన్నారు. తమకు తూకం వేయకుండానే ధాన్యం సరఫరా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధన్ ఎం ఎల్ ఎస్ పాయింట్ పరిధిలోని రేషన్ డీలర్ల సమస్యను సిబ్బంది పట్టించు కోవడం లేదని అన్నారు. ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద ఆందోళన అనంతరం డీలర్లు సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతి పత్రం అందజేశారు. తూకం వేసి బియ్యం రేషన్ షాపులకు అందించాలని వినతి పత్రం లో జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు నగేష్ కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం నాయకులు భీష్మ, శ్రీనివాస్, సుదర్శన్, ప్రతాప్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## తలమడ్లలో కొత్త రేషన్ షాప్ ప్రారంభం

**సూర్య రాజంపేట**



తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి దిశగా చేపట్ట బడుతున్న అనేక కార్యక్రమాల్లో ముఖ్యమైన దొకటి రేషన్ షాపుల నిర్మాణం. ఈ రేషన్ షాపులు, ప్రజలకు తక్కువ ధరకూ నిత్యావసర సరుకులు అందించడం ద్వారా, సామాజిక సహకారం, ఆర్థిక స్థితిగతుల పెరుగుదలలో ముఖ్యపాత్ర పోషి స్తున్నాయి. ఈ పరిధిలో, తలమడ్లలో నూతనంగా ప్రారంభమైన రేషన్ షాప్ గ్రామస్తులకు ఒక శుభకార్యంగా మారింది.కొత్త రేషన్ షాప్ ప్రారంభం కమ్మరి దుర్గ ప్రసాద్ షాప్ నంబర్ 02 తలమడ్ల గ్రామంలో కొత్తగా ఏర్పా టు చేసిన రేషన్ షాప్ నంబర్ 02 ను గ్రామ పంచాయతీ సెక్రటరీ రామ కృష్ణ గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవం గ్రామ ప్రజలకు ఎంతో ప్రత్యేకమైన అంశంగా మారింది. ఈ షాప్ ప్రారంభం ద్వారా గ్రామంలో నివసించే ప్రజలు, ముఖ్యంగా దరిద్ర వర్గాలు, బీజాలైన కుటుంబాలు, అత్యవసర సరుకులు తక్కువ ధరలో పొందగలుగుతారు.

## ఈనెల 8న సిఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం

**సూర్య కామారెడ్డి**



ఈనెల 8వ తేదీన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా సూర్య భాయ్ యూత్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు యూత్ అధ్యక్షులు గడ్డం సురేందర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధిగ్రస్తుల కొరకు రక్తాన్నిసేకరించి ప్రభుత్వ రక్త నిధికి పంపిస్తున్నట్లు అని తెలిపారు. ఈ శిబిరంలో సూర్య భాయ్ యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జన్మదిన సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చెప్పాడుతూట్లు ఆయన తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఎందుకు ప్రియా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి సూర్య భాయ్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ

**సూర్య మాక్లూర్**



వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలోని మాదాపూర్,కల్లెడ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు.రైతులకు ఇబ్బందులు ఉంటే అక్కడికక్కడే పరిశీలించాలని అధికారులకు ఆదేశం చారు.ధాన్యం రవాణాలో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అదనపు కలెక్టర్ వెంబడి డిసిఓఎస్ శ్రీనివాసరావు,విండో చైర్మెన్ అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,తహశీల్దార్ ఆకుల శేఖర్, కార్యదర్శి ప్రవీణ్,క్లస్టర్ అధికారి స్వప్న,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కోర్ కమిటీ సభ్యులను కలిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ

**సూర్య కామారెడ్డి**

కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉమ్మడిజిల్లాల నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న హరికృష్ణ బుధవారం రోజున హైదరాబాదులోని కోర్ కమిటీ సభ్యులను కలిశారు.రాజీవ్ గాంధీ కోర్ కమిటీ సభ్యులు నేష నల్ కోఆర్డినేషన్ ఫర్ ఎస్సీ ఎస్టీఅండ్ మైనారిటీ అఫైర్స్ ప్రతినిధులు కొప్పుల రాజుఐఏఎస్ రిటైర్డ్ ఏ ఈసీసీ తెలంగాణ కార్యదర్శి విశ్వనాథన్ పెరుమాళ్ గారితో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భ ంగా కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని పెద్దల దృష్టికి తీసుకువెళ్లడం జరిగిం దని హరికృష్ణ తెలిపారు. ప్రజల సమస్యలనుతమ దృష్టిలో ఉన్నాయని తప్పకుండా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన అన్ని జిల్లాల్లో సుడిగాలి పర్యటనలు నిర్వహిస్తున్నారు.త్వరలో కామారెడ్డి నియోజకవర్గంలో కూడా పర్యటిస్తు న్నామని ఆయన తెలిపారు. ఆలోచించి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని ఆయన కోరారు అందుబాటులో ఉంటానని అని తెలిపారు కార్యక్రమంలో ఆయనతోపాటు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు బుధ వారం అన్న సాగర్ ,తిమ్మారెడ్డి, వెంకట పూర్, గ్రామాలలో మాజీ మున్సిపల్ చైర్మన్ ,కుడుములు సత్యం పర్యటించారు, ఆయా గ్రామాల లో అనారోగ్యంతో మృతి చెందిన ఐక్యరామయ్య కూతురు సుమలత, పెద్ద పోయిన సాయిలు తల్లి శాంతవ్వ, వడ్ల దర్శన్ , కొనగోల్ల రవి, పట్నం హనుమంతు, సింగ సాని గంగారం, మాంద్రు విట్టల్ లు, అనారోగ్యాలతో,కరెంట్ షాక్ తో, గుండె పోటు తో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించారు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాలతో వారికి 45,000 రూపాయలు అందించారు, అనంతరం అనారోగ్యం తో బాద పడుతూ చికిత్స పొందుతున్న వారికి ఎమ్మెల్యే మదన్ మోహన్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఎమ్మెల్యేతో చరవాని లో మాట్లాడి కుటుంబాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సామెల్ , మాజీ ఎంపీటీసీ షేకవత్ అలీ, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిటిసి గంట సాయిలు, గ్రామ అధ్యక్షులు పెంట అంజయ్య, గణపతి, నీరుడి హన్మాండ్లు, శివాజీ, కొట్టాల రాములు, గాండ్ల నారాయణ, గాండ్ల మోహన్, కర్రిచెవుల రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, అన్నసాగార్ గ్రామ ఉపాధ్యక్షులు భీమయ్య, ఎల్లారెడ్డి మండల యూత్ అధ్యక్షులు కిరణ్, గ్రామ యూత్ ఉపాధ్యక్షులు మహేష్, మైనార్టీ అధ్యక్షులు హైమద్ పాషా, కాశీరం, లక్ష్మణ్, మల్లయ్య, అశోక్ రెడ్డి, వెంకట్, నాగరాజు, సాయిబాబా, శేఖర్, రాములు, దత్తు, రాజారాం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

**సూర్య మాక్లూర్**



మండలంలో ప్రారంభమైన సమగ్ర కుటుంబ సర్వేను మాక్లూర్ మండ ల ప్రత్యేక అధికారి ముత్తేన్న బుధ వారం పరిశీలించారు.పలు గ్రామా లలో ఇండ్లకు వేసిన స్టిక్కర్ల జాబి తాను పరిశీలించారు.సర్వేను పక డ్బందీగా నిర్వహించాలని అధికా రులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్,సూపర్వైజర్ అనిల్ కుమార్,కార్యదర్శి సందీప్, సాగర్,వినయ్, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల పొలం బాట

**సూర్య, లింగంపేట్**



రైతులు మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలని ట్రాన్స్కో డిఈ విజయ సారధి రైతులకు సూచించారు.బుధవారం ఆయన విద్యుత్ శాఖ ఆధ్వర్య ంలో లింగంపేట్ శివారులోని రైతు పొలం బాట కార్యక్రమంలో పాల్గొ న్నారు.రైతుల పొలాలను సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ లూస్ లైన్ లో ఉన్న వంగిన పోల్స్ ఉన్న రైతులు నేరుగా ట్రాన్స్ఫార్మర్ల కు ఫీజులు వేసుకోకూడదని పేర్కొన్నారు. అలాంటి పోలో ఉంటే స్థానిక లైన్మెన్ కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ మల్లేష్,ఏఈ సాయినాథ్, లింగంపేట్ సబ్ ఇంజనీర్ భాస్కర్,లైన్మెన్ వహీద్, రాజా గౌడ్,లక్ష్మీనారాయణ,ఏఎల్ఎం యాదిరెడ్డి, మల్లయ్య,సీఎల్ రాజు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మార్వో శివప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యపు కొనుగోలను వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గాండ్ల సిద్ధరాములు, సొసైటీ సీఈఓ రమేష్ సిబ్బంది పాల్గొన్నారు

## మండలంలో ప్రారంభమైన సామాజిక ఆర్థిక సర్వే

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రాజకీయ, ఆర్థిక, సామాజిక, కుల గణన సర్వేను మండలంలో బుధవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మండలంలోని 18 గ్రామాలలో తొలి రోజు ఏమ్యూనెటర్లు స్టిక్కర్ల అంటివేత కార్యక్రమాన్ని నిర్వ హించారు. సర్వే ప్రక్రియను నియమించిన సూపర్వై జర్లు పరిశీలించారు. మరో రెండు రోజులపాటు స్టిక్కర్ల అంటివేత ప్రక్రియ కొనసాగుతుందని, 9వ తేదీ నుండి సర్వే ప్రారంభమవుతుందని అధికా రులు తెలిపారు.

## సామాజిక ఆర్థిక సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**సూర్య బిక్కనూర్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సామాజిక, ఆర్థిక కుల గణన సర్వేను ఎలాంటి లోటు పాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వ హించాలని ఎమ్మార్వో శివప్రసాద్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని బస్వాపూర్ గ్రామంలో కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే ప్రక్రియలో భాగంగా మరో రెండు రోజులపాటు ఇంటింటికి స్టిక్కర్లు అంటించాలని, ఈనెల 9వ తేదీ నుండి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు తలెత్తుతే సంబంధిత సూపర్వైజర్ లను సంప్రదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి, సర్వే సిబ్బంది ఉన్నారు

## ఇంటింటి కుటుంబాల గుర్తింపు సర్వేను పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య, నాగిరెడ్డి పేట్**



నాగిరెడ్డి పేట్ మండలంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా ఇంటింటి కుటుంబాలను గుర్తించే కార్య క్రమాన్ని పకడ్బందిగా నిర్వహి స్తున్నట్టు స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి తెలిపారు. ఆయన బుధవారం మండలం లోని ధర్మారెడ్డి గ్రామంలో నిర్వహించిన కుటుంబాల గుర్తింపు సర్వేను పరిశీలించారు. ఇంటింటికి తిరిగి కుటుంబాల గుర్తింపు సర్వేను పకడ్బం దీగా నిర్వహించాలని సంబంధిత ఎన్యూమరేటర్లను ఆయన ఆదేశించారు. ప్రతి ఇంటి కుటుంబాలను గుర్తించి ఇంటికి స్టిక్కర్లను అతికిస్తున్నట్టు ఆయన తెలిపారు. మండలంలో ఈ కుటుంబాల గుర్తింపు సర్వే మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మ్యారేజ్ కలర్ నయా ట్రెండ్

## - అట్టాసంగా జరుగుతున్న వివాహాలు

**సూర్య రాజంపేట**



పెళ్లంటే వివరించడానికి మాటలు రావనిచెప్పలి పెళ్ళిననేది రెండు మనుషులు మద్య ఓ బంధాన్ని కలిగించి వేదమంత్రాలు నడుమ. మంగళ వాయిద్యాల నడుమ చేసుకొనే ఒక అద్భుత ఘట్టం పెల్లేనది. దేవుడు ఎవరికి రాసిపెట్టి ఉంటే వారికి అందుకేనేమో కక్కు వచ్చిన కల్యణముచ్చిన ఆగదంటారు. భారతీయ పెళ్లిళ్లు అంటే ఇంకా చెప్పనక్కర్లేదు. ఒక నెల నుండి హడావిడి మామూలుగా ఉండదు. ఆకాశమంత పందిరి వేసి భూదేవి అంత ఆరిటాకు వేసి వచ్చిన బందువులు పదిరోజుల వరకు మర్చిపోకుండా చేస్తుంది. అందుకే పెళ్లి అనే మాట జీవితంలో ఒక్కసారే జరుగుతుంది. పెళ్లి తంతు ఆచారాలు కూడా పూర్తిగా మారిపోయింది. కాలం మారినా కొద్ది ఈ మధ్య ఈ ఆచారాలు కూడా కనుమరుగయ్యాయి పెళ్లి పిలుపు వచ్చిందంటే ఒకప్పుడు ఊరు మొత్తం వారాం ముందే ఆ పని ఈ పని అంటూ హడావిడి చేసేవాళ్ళు కానీ ఇప్పుడు మాత్రం స్మార్ట్ ఫోన్లకు పరిమితమైంది.. టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిందో.. అంతకు మించి మనుషుల మధ్య దూరాలు పెరిగాయి.. అందుకే మొక్కై వంగనిది మానై వంగున అని పెద్దలు ఊరికే అనలేదు.. సినిమాలు ఎంతగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి... అంటే అందులో ఏది ఉంటే అదే జనాలు చేస్తున్నారు. భారతీయ వివాహ సంస్కృతి రోజురోజుకు కొత్త పుంతలు తొక్కుతుంది. కాలం మారుతున్నట్లుగానే మ్యారేజ్ కల్చర్ లో నయా ట్రెండ్ ప్రారంభమైంది. గతంలో డప్పు వాయిద్యాలతో వివాహ వేడుకలు కొనసాగుతుండేవి అనంతరం బ్యాండ్ మేళా సంస్కృతి వచ్చింది. పెళ్లి తర్వాత భరత్ కార్యక్రమం నిర్వహించేవారు ప్రస్తుతం భారత్కులకు కాలం చెల్లిపోయింది. నూతన పద్ధతుల ద్వారా వివాహ వేడుకలు కొనసాగుతున్నాయి. ఇంటి ముందర పెళ్లి పందిరి వేసే పెళ్లి జరిపే కార్యక్రమం కనుమరుగైంది. విచ్చలవిడిగా ఫంక్షన్ హాల్ నిర్మాణం కావడం ధనిక పేద లేకుండా ఎవరికి తగ్గట్లు వారు వివాహ కార్యక్రమాలు జరిపిస్తున్నారు. వివాహ కార్యక్రమంలో క్యాటరింగ్ కల్చరింగ్ పెరిగిపోయింది గ్రామాల్లో పట్టణాలలో అని తేడా లేకుండా మారుతున్న పద్ధతులు అనుగుణంగా వివాహాలు జరుగుతున్నాయి గ్రామాల్లోని ప్రజలు కూడా సమీప ఫంక్షన్ హాల్ లో తీసుకొని పెళ్లిళ్లు జరిపిస్తున్నారు. ఈ మధ్యకాలంలో డీజే తో పాటు పోస్ట్ వెడ్డింగ్ ప్రీ వెడ్డింగ్ కల్చర్ తో వివాహ సంప్రదాయాలు కొంత పుత్తలతోక్కాయి. అలాగే డ్రోన్ల వాడకం పెరిగిపో యింది. గత ఐదు సంవత్సరాలు కిందట ప్రీ వెడ్డింగ్ పోస్ట్ వెడ్డింగ్ కార్యక్రమాలను ధనిక వర్గ వారు ఉపయోగించుకు నేవారు. కానీ ప్రస్తుతం ఖర్చును లెక్క చేయకుండా మధ్యతరగతి ఆదాయ వర్గాల వారు కూడా తమ పిల్లల వివాహ కార్యక్రమాల్లో ప్రీ వెడ్డింగ్ వెడ్డింగ్ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న అనేకమంది ఫోటో స్టూడియో యజమానులు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు దీని కోసం ప్రజలు లక్ష లు ఖర్చులు పెడుతున్నారు వివాహ కార్యక్రమంలో ఈ సంస్కృతి విపరీతంగా పెరిగిపోయింది. దీని కోసం స్టూడియో నిర్వాహకులు ప్రకృతి అందాలు ఉన్న ప్రదేశాలకు వధూవరులను తీసుకువెళ్లి షూటింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీని కోసం ప్రత్యేకంగా గ్రామ ప్రాంతంలో స్టూడియో నిర్వాహకులు ప్రత్యేకమైన షెడ్లను ఏర్పాటు చేసి షూటింగ్లో నిర్వహిస్తున్నారు. కామారెడ్డి సమీపంలోని గ్రామం వద్ద ఒక ప్రత్యేకమైన షూటింగ్ షెడ్డు నిర్మానించడం జరిగింది. జిల్లా కేంద్ర సమీపంలో ఒకటి రెండు చోట్ల స్టూడియోలు నిర్మించారు. దీనిలో వివాహ కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంస్కృతి సాంప్రదాయవాదులు కొందరు అసంతృప్తి చెందుతుంటే యువత వీటిపట్ల ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. మరికొన్ని సంవత్సరాల పాటు ఈ కల్చర్ కొనసాగే అవకాశాలు మెండుగా ఉన్నాయంటున్నారు..

## సమగ్రకుటుంబ సర్వే స్టికర్లు పంపిణీ

**సూర్య గాంధారి**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మగంగా చేపట్టిన సమగ్రకుటుంబ సర్వే బుధవారం ప్రారంభం అయింది. గాంధారి మండలంలోని అన్ని గ్రామాలలో ఏనుమరేటర్ లు, సుప్రవైజర్లు సర్వేలో పాల్గొని ఇంటింటికి తిరిగారు. ప్రతి ఇంటికి సర్వే స్టికర్లు అతికించారు. మొదట ప్రతి ఇంటికి ఒక నెంబర్ తో స్టికర్ అంటించడం జరుగుతుందని, తర్వాత మళ్ళీ ప్రతి ఇంటికి సంబందించిన సామాజిక, ఆర్థిక, విద్య, రాజకీయ వివరాలు సేకరించడం జరుగుతుందని ఎంపీడీఓ రాజేశ్వర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే అధికారులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎన్‌డిసిసిబి డైరెక్టర్

**సూర్య మోర్తాడ్**

మండలం పరిధి గ్రామాలైన వడ్యాట్ , దొన్ పాల్ గ్రామాల్లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎన్‌డిసిసిబి డైరెక్టర్ మోత్కూ భూమన్న ప్రారంభిం చారు. అనంతరం ఆయా గ్రామా ల రైతులనుద్దేశించి మాట్లాడారు. రైతులు దళారులకు వరి దాన్యాన్ని అమ్ము కోవడం వల్ల నష్టపోవాల్సి వస్తుందని అన్నారు. రైతులు పండించిన పంట లకు గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు ప్రభుత్వ నిబంధ నాలకు లోబడి కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని భూమన్న తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ముమ్మరంగా సాగుతోందన్నారు.

## వ్యవసాయ బావుల వద్ద విద్యుత్ సమస్యల ఉంటే సమాచారం ఇవ్వాలి

**- ఎస్ఈ రమేష్ బాబు**

**సూర్య కామారెడ్డి**

రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తమ సిబ్బంది సూచనలతో పాటుగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ట్రాన్స్ కో ఎస్ఈ రమేష్ బాబు అన్నారు. సోమవారం కామారెడ్డి రూరల్ సెక్షన్ లోని టెక్రియల్ గ్రామంలో అధికారులు రైతు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ రమేష్ బాబు మాట్లాడుతూ మోటార్లకు కెపాసిటర్లు పెట్టుకోవాలని, ఇనుప స్టారర్ డబ్బాలకు బదులు ప్లాస్టిక్ డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద, వ్యవసాయ బావుల వద్ద ఏమైనా విద్యుత్ సమస్యలుంటే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని వారు అక్కడికి చేరుకుని రైతుల సమస్యలను పరిష్కరిస్తారని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్. 38. 100కెవీఏ పైన గల రైతులు వారి ట్రాన్ ఫార్మర్ లో వోల్టేజ్ సమస్యను సకాలంలో స్పందించి తీర్చిన సందర్భంగా ఎస్ఈ రమేష్ బాబు, డిఈ కళ్యాణ్ చక్రవర్తి మరియు ఏఈ లకు సన్మాన కార్యక్రమం చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఈ కళ్యాణ్ చక్రవర్తి , ఏఈ శ్రీనివాస్ , సబ్ ఇంజనీర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ , లైన్ ఇన్స్పెక్టర్, లైన్ మెన్ లు మరియు అసిస్టెంట్ లైన్ మెన్స్ పాల్గొన్నారు.

## కుటుంబ సర్వే పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య ,లింగంపేట్**

లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేను బుధవారం ఎంపీడీవో నరేష్ సందర్శించి పరిశీలించారు. ఎన్యుమరేటర్స్ కు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. లింగంపేట్ మండలంలోని ఎల్లమ్మ తండా,ఎల్లారం, ముస్తాపూర్, లింగంపల్లి కుర్దు,గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించి సర్వే చేస్తున్న అధికారులకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. సర్వేను పక్కాగా నిర్వహించాలని ఎన్యుమరేటర్స్ కు తెలిపారు. వీరితోపాటు ఎంపీఓ మలహరి ముస్తాపూర్,గ్రామంలో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించారు.

## కరెంటు షాక్‌తో గేదె మృతి

**సూర్య ఎల్లారెడ్డి**



కరెంట్ షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన ఎల్లారెడ్డిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలంలోని కళ్యాణి గ్రామానికి చెందిన చూడ ఆంధ్రయ్యా కు చెందిన గేదె మంగళవారం మేత కోసం శివారు ప్రాంతంలో బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఉదయం పరిసర ప్రాంతాల్లో వెతకగా ఎల్లారెడ్డి శివారు ప్రాంతంలోని ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు తెలిపారు. గేద విలువ 60 వెలు ఉంటుందని. అధికారులు స్పందించి నష్టపరిహారం అందించాలని బాధితుడు కోరారు

## వృద్ధుడి అదృశ్యం

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని రిక్షా కాలనీకి చెందిన షేక్ హైదర్ హుస్సేన్ (హైమద్ ) అనే వ్యక్తి ఈనెల రెండవ తేదీన బహిర్భూమికి వెళ్ళొస్తానని ఇంట్లో చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదని గతంలో కూడా మతిమరుపు కారణంగా ఇంట్లోంచి వెళ్లి ఎక్కడికో వెళ్లిపోగా కుటుంబ సభ్యులు తీసుకువచ్చినారని ఈ విషయమై అదృశ్యమైన వ్యక్తి భార్య అయిన అఫ్జల్ బి బుధవారం పోలీసులకు ఫిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు. ఇట్టి వ్యక్తి గురించి తెలిస్తే ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై బుజ్జా మహేష్ కోరారు

## ఆత్మకూర్‌లో స్మశానవాటిక కోసం స్థల పరిశీలన

**సూర్య నాగిరెడ్డిపేట్**



మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ముదిరాజ్ కులస్తుల స్మశాన వాటిక ఏర్పాటు కోసం బుధవారం తహశీల్దార్ శ్రీనివాసరావు మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి, గ్రామస్తులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తులు ఎవరైనా వర్షాకాలంలో మృతి చెందితే పంట పొలాల నుండి భౌతిక దేహాన్ని ఎత్తుకొని నానా అవస్థలు పడుతూ వారికున్న కొద్ది స్థలంలోనే అంత్యక్రియలు నిర్వహిస్తారు. మృతి చెందిన వ్యక్తులను అంత్యక్రియలు చేయడానికి సరిపోను స్థలం లేకపోవడంతో ముదిరాజ్ కులస్తులు స్మశాన వాటిక స్థలం కావాలని అధికారులకు గతంలో ఎన్నోసార్లు విన్నవించుకున్నారు. ఇప్పటివరకు ప్రజా ప్రతినిధులు కానీ, అధికారులు కానీ స్మశాన వాటిక ఏర్పాటు కోసం స్థలం చూపెట్టకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తాజాగా మండల మాజీ జెడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మాజీ గ్రామ సర్పంచ్ గడ్డం బాల్ రెడ్డి లు ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో తహశీల్దార్ శ్రీనివాస్ స్మశానవాటిక స్థలం కోసం స్థల పరిశీలన చేశారు. స్థలాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకువచ్చి గ్రామస్తులకు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడా భీమ్‌గల్ వాసికి డాక్టరేట్

**సూర్య, భీమ్‌గల్**



భీమ్‌గల్ మండలం బడాభీమ్‌గల్ గ్రామానికి చెందిన ఎం పాల అజయ్ కుమార్ అగ్రికల్చర్ లోని పి.ఎచ్.డి లో పట్టా పొందారు. వరి వ్యర్థాలు, నైట్రోజన్, నిర్వహణ ద్వారా ప్రభా వితమైన కార్బన్ నైట్రోజన్ డైనమిక్స్ పై రీసర్చ్ చేశారు. అజయ్ కుమార్ పదవ తరగతి వరకు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో చదివాడు. ఇంటర్మీడియట్ శ్రీ చైతన్య కళాశాలలో చేశారు. జగిత్యాల జిల్లో అగ్రికల్చర్ బిఎస్సి పూర్తి చేసి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఎమ్మెస్సీ పూర్తి చేశాడు. అజయ్ కుమార్ కి డాక్టరేట్ రావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.